వుదయం

మంగళవారం, అక్టోబర్ 28, 2025

# కోరుట్ల మెట్ పల్లి మున్సిపాలిటీలకు 37.40 కోట్ల యుఐడిఎఫ్ నిధులు మంజూరు...



కోరుట్ల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం ద్వారా కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీలకు 37 కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకమైన అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యుఐడిఎఫ్) ద్వారా టైర్ –3 మున్సిపాలిటీలైన కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీలకు 37 కోట్ల 40 లక్షల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ మార్గ దర్శనంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సూచనతో నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కృషితో నిధులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి కోరుట్ల మున్సిపాలిటి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఇట్టి నిధులు నీటి అవసరాలు శానిటేషన్ ఇతర కొత్త పనుల కోసం ఉపయోగించుటకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాంమని తద్వారా మునిసిపాలిటీల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ సహకారం మరువలేనిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు

# ఐకేపీ ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం...

- మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి
- డిఆర్డిఓ పిడి రఘువరన్



కోరుట్ల అక్టోబర్ 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం లోని అయిలాపూర్ సంగెం నాగులపేట్ వెంకటాపూర్ గుమ్లాపూర్ మోహన్ రావు పేట్ చిన్న మెట్పల్లి మాదాపూర్ ధర్మారం గ్రామాలలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల డిఆర్డిఓ రఘువరన్ తో కలిసి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పన్నాల అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని రైతులు సద్వినియోగం చేసుకొని కనీస మద్దతు ధర పొందాలని దళారులని నమ్మి మోసపోవద్దని తెలిపారు రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని కేంద్రం నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ ఏవో నాగమణి ఐకేపీ ఏపీఎం సమత ఏఎంసీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొల్లె నర్సయ్య దోడ బాపురెడ్డి పడాల కవిత లచ్చయ్య జక్కుల రాజం పోతుగంటి వెంక గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి గుగ్గిళ్ల సురేష్ గౌడ్ రంజిత్ రెడ్డి రాకేష్ రెడ్డి జనార్దన్ సుభాష్ రెడ్డి నవీన్ రెడ్డి వెంకటి గంగ నర్సయ్య అశోక్ మండల కాంగ్రెస్ నాయకులు ఐకేపీ సిబ్బంది గ్రామ ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరణ...
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత
- ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 32



జగిత్యాల అక్టోబర్ 27 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను ఆర్డీఓలతో కలిసి అదనపు కలెక్టర్ బిఎస్ లత స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల మెట్ పల్లి కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్ శ్రీనివాస్ జీవాకర్ రెడ్డి శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక...



జగిత్యాల అక్టోబర్ 27 (వుదయం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల విరూపాక్షి గార్డెన్ లో ఏ4 దుకాణాల వైన్ షాపుల కోసం డ్రా నిర్వహణ ఏ4 దుకాణాల మద్యం దుకాణాల కోసం లాట్ల డ్రాను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల పట్టణంలోని విరూపాక్షి గార్డెన్ లో నిర్వహించారు డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్ లు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చెపట్టారు రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తులు గత నెల 26 నుండి ఈ నెల 23 వరకు జగిత్యాల లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో దరఖాస్తులు స్వీకరించబడ్డాయి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా 1966 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు 71 మద్యం దుకాణాలలో ఎస్సి సామాజిక వర్గానికి 8 గౌడ వర్గానికి 14 ఓపెన్ కేటగిరీలో 49 మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని వివరించారు ఎంపికైన నూతన నిర్వాహకులు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల అక్టోబర్ 27 (వుదయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ స్థానిక నాయకులతో కలిసి సమావేశమైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

## మైనర్ బాలిక పై హత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష...

- పదివేల రూపాయల జరిమానా...
- బాధిత మైనర్ బాలికకు ఏడు లక్షల రూపాయల పరిహారం...

జగిత్యాల అక్టోబర్ 27 (వుదయం ప్రతినిధి) కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మైనర్ బాలికను నిందితుడు కటుకూరి అశోక్ (47) అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితులపై ఫోక్సో చట్టం కింద 2023 సంవత్సరంలో కొడిమెల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయక అప్పటి ఇన్స్పెక్టర్లు కృష్ణకుమార్ కిషోర్ రమణమూర్తి కేసును విచారించడం జరిగింది ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకి ఆధారాలు సమర్పించగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పదివేల రూపాయల జరిమానా బాధిత బాలికకు 7 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించుకోలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వారి హ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ వేగవంతంగా జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు పై కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూట రామకృష్ణారావు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్లు కృష్ణకుమార్ కిషోర్ రమణమూర్తి సి ఎం ఎస్ ఐ శ్రీకాంత్ కోర్టు కానిస్టేబుల్ కేవీ సాగర్ సిఎంఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ..



కోరుట్ల అక్టోబర్ 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ ను సోమవారం పంపిణీ చేశారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు గ్రామంలో వేముల లక్ష్మీపతి లక్ష్మీదేవి మెరిట్ అవార్డు ఫౌండేషన్ కోరుట్ల వారు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే నేషనల్ మెన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ఎన్ఎంఎంఎస్ కు సంబంధించిన స్టడీ మెటీరియల్ను విద్యార్థులకు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆనంద్ ఎన్ఎంఎంఎస్ పాఠశాల ఇంచార్జ్ ఎక్కల్ దేవి బాలాజీ గంగాధర్ ఉపాధ్యాయ బృందం సమక్షంలో ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన వేముల లక్ష్మీదేవి వేముల శివకుమార్ ఫౌండేషన్ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 48 వేల రూపాయలు స్కాలర్షిప్ అందుతుందని తెలియజేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం...

- మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



మెట్ పల్లి అక్టోబర్ 27 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం మెట్ల చిత్తాపూర్ ఆత్మ నగర్ ఏ ఎస్ ఆర్ తండా ఆత్మకూరు గ్రామాల్లో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూన గోవర్ధన్ అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల కోసం అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ఏపీఎం అశోక్ టిసి శ్రీనివాస్ ఆర్ ఐ ఉమేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమం...

జగిత్యాల అక్టోబర్ 27 (వుదయం ప్రతినిధి) వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం తేదీ 28 10 2025 మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడును ఇట్టి కార్యక్రమంలో పత్తి మొక్కజొన్న కొనుగోలుపై మార్కెటింగ్ మార్క్ ఫెడ్ సీసీఐ అధికారులతో రైతులకు అవగాహన కల్పిస్తారు కావున జగిత్యాల జిల్లాలోని రైతులు తమ సమీప రైతు వేదికలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని ప్రతి మొక్కజొన్న కొనుగోలుపై సందేహాలను నివృత్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): సారంగాపూర్ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల 46 వేల రూపాయల విలువ గల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖాన లు మంజూరు చేయడం జరిగిందని మెడికల్ కాలేజీకి గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న పాత బకాయిలు 20 కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. జగిత్యాల కు 203 కోట్ల రూపాయల తో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగిందని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ప్రజలు పల్లె దవాఖాన సేవలు ఉపయోగించుకోవాలని రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి జగిత్యాల అభివృద్ధికి పని చేస్తానని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్ ఉచిత విద్యుత్ రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం రైతు భరోసా రుణ మాఫీ ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నెల 1000 కోట్లు ఖర్చు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి గుర్రాల రాజేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపిపి సొల్లు సురేందర్ పాక్స్ చైర్మన్ నర్సింహా రెడ్డి మండల నాయకులు డిల్లీ రామారావు రవీందర్ రావు శేఖర్ గౌడ్ నారాయణ రావు మద్దెల ఆనంద్ ఆకుల తిరుపతి తిరుపతి మల్లేశం సంతోష్ మల్లేష్ మ్యకల శేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలకు భారీ నిధుల మంజూరు పై ప్రముఖుల ఫోటోలకు పాలాభిషేకం...



కోరుట్ల అక్టోబర్ 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపాలిటీకి యుఐడిఎఫ్ పథకంలో భాగంగా 18 కొట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల సోమవారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్యక్షతన కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ సమీపాన గల అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గె కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీ లోని 33 వార్డుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇట్టి నిధులను వార్డుల అభివృద్ధి కోసం వినియోగించాలని అధికారులను కోరినట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ ఎలిశెట్టి భూమారెడ్డి రిజ్వాన్ పాషా జిందం లక్ష్మీనారాయణ ఆడెపు మధు బలిజ రాజిరెడ్డి బద్ది మురళి ఏఆర్ అక్బర్ లక్ష్మణ్ వసీం నర్సయ్య లక్ష్మణ్ వాసిద్ తెడ్డు విజయ్ రాజు శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య కటుకం దివాకర్ అశోక్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ...

- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్







కోరుట్ల అక్టోబర్ 27 (వుదయం ప్రతినిధి) వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల పోలీస్ స్టేషన్ ను సోమవారం జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ప్రజలకు సత్వర న్యాయం విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని మహిళల భద్రతకు ప్రాధాన్యం నేరాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలన్నారు తనిఖీ సందర్భంగా ఎస్పీ స్టేషన్ లోని వివిధ విభాగాలు రికార్డులు రిజిస్టర్లు క్రైమ్ రికార్డులు జనరల్ డైరీ ఆర్మ్ రూమ్ స్టోర్స్ లాకప్ రూమ్ లను పరిశీలించారు పెండింగ్లో ఉన్న కేసులను రివ్యూ చేసి విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష చేపట్టారు స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టిందని ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని సూచించారు. అలాగే మహిళల భద్రత సైబర్ నేరాల నివారణ మాదక ద్రవ్యాల వ్యవస్థ నిర్మూలన యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్ సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది పని తీరు భేషుగ్గా ఉందని అభినందించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదే విధంగా ఫైల్స్ క్రమ పద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమ శిక్షణతో ఉండాలని సూచించారు పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు పచ్చదనం పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కోరుట్ల మెట్ పల్లి సిఐ సురేష్ బాబు అనిల్ కుమార్ ఎస్సై లు చిరంజీవి రాంచందర్ శ్రీధర్ రెడ్డి నవీన్ కిరణ్ కుమార్ రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లంపల్లిలో ఘనంగా సర్వ ధర్మ సమ్మేళనం కార్యక్రమం



**నారాయణపేట అక్టోబర్ 27(వృదయం ప్రతినిధి)** నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం హాజరత్ సయ్యద్ షా అహ్మద్ ఖతల్ హుస్సేని అశ్రఫి జలాలి 25వ సర్వ ధర్మ సమ్మేళనం, 551వ ఉర్సు షరీఫ్ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాలమూరు ఎంపీ డీకే అరుణ,మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి తన ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై పూలమాలలు సమర్పించి, ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇలాంటి ఉర్సు, సర్వధర్మ సమ్మేళనాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, మానవతా విలువలను ప్రోత్సహిస్తాయి. ప్రతి మతం ప్రేమ, శాంతి, సహనానికి సంకేతం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు హిందూ, క్రైస్తవ, సిక్కు తదితర మతాల ప్రముఖులు కూడా పాల్గొన్నారు.భక్తులు దూరదూరాల నుండి విచ్చేసి హాజరయ్యారు. మదీనా దర్గా పరిసరాలు దీపాల కాంతులతో అలరించాయి. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సమ్మేళనం సందర్భంగా అఖిల మత ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వినీత్, బిజెపి నాయకులు రతంగ్ పాండు రెడ్డి, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. జర్నలిస్టులకు ఘన సన్మానం.... కొల్లంపల్లి సర్వ ధర్మ సమ్మేళన కార్యక్రమంలో సోమవారం హాజరైన పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు మత పెద్దలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే జరిగే ఈ సర్వ ధర్మ సమ్మేళన కర్మ కార్యక్రమానికి హాజరైన వారిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# కొల్లంపల్లిలో ఘనంగా సర్వ ధర్మ సమ్మేళనం కార్యక్రమం



**నారాయణపేట అక్టోబర్ 27(వృదయం ప్రతినిధి)** నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం హాజరత్ సయ్యద్ షా అహ్మద్ ఖతల్ హుస్సేని అశ్రఫి జలాలి 25వ సర్వ ధర్మ సమ్మేళనం, 551వ ఉర్సు షరీఫ్ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాలమూరు ఎంపీ డీకే అరుణ,మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా.కె.రాజ్ కుమార్ రెడ్డి తన ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై పూలమాలలు సమర్పించి, ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇలాంటి ఉర్సు, సర్వధర్మ సమ్మేళనాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, మానవతా విలువలను ప్రోత్సహిస్తాయి. ప్రతి మతం ప్రేమ, శాంతి, సహనానికి సంకేతం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు హిందూ, క్రైస్తవ, సిక్కు తదితర మతాల ప్రముఖులు కూడా పాల్గొన్నారు.భక్తులు దూరదూరాల నుండి విచ్చేసి హాజరయ్యారు. మదీనా దర్గా పరిసరాలు దీపాల కాంతులతో అలరించాయి. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సమ్మేళనం సందర్భంగా అఖిల మత ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వినీత్, బిజెపి నాయకులు రతంగ్ పాండు రెడ్డి, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. జర్నలిస్టులకు ఘన సన్మానం.... కొల్లంపల్లి సర్వ ధర్మ సమ్మేళన కార్యక్రమంలో సోమవారం హాజరైన పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు మత పెద్దలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే జరిగే ఈ సర్వ ధర్మ సమ్మేళన కర్మ కార్యక్రమానికి హాజరైన వారిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# విద్యార్థుల సమస్యలపై సమీక్ష సమావేశం



**అలంపూర్ అక్టోబర్ 27( వృదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని శ్రీహరిహర కళాశాలలో విద్యార్థిని విద్యార్థుల సమాసంలో విద్యార్థులకు ఉన్న సమస్యలపై నేషనల్ విద్యార్థి సంఘం సెక్రెటరీ బాణాల రేశ్రీత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు స్కాలర్షిప్ విడుదల చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తామని. బీసీ హాస్టల్ స్పెషలిస్ట్ గాని హాస్టల్ ఫీజులు కూడా వెంబడే మంజూరు చేయాలని కోరారు. అంతేకాకుండా బీసీలకు జరిగిన అన్యాయాలపై చర్చించారు. బీసీల రిజర్వేషన్లు వెంటనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని రాజ్యాంగంలో సవరణ చేసి బీసీల హక్కులు కాపాడాలని తెలియజేశారు. ఇప్పుడు జరగబోయే బీసీ ఉద్యమంలో విద్యార్థులు ముందుండి నడిపించాలని, వాళ్ళ విద్యా అవకాశాలు ఉద్యోగా అవకాశాలపై పోరాడాలని రాష్ట్రంలోని అన్ని కళాశాలలో విద్యార్థులకు బిసి విద్యార్థుల సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు.50 సంవత్సరాల నుండి ఆర్ కృష్ణయ్య చేస్తున్నటువంటి ఈ పోరాటం రాబోయే రోజుల్లో బీసీ రిజర్వేషన్లు లభిస్తాయని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఆర్ కృష్ణయ్య సుదీర్ఘ పోరాటంలో 50 సంవత్సరాల నుంచి విద్యార్థులకు స్కాలర్షిప్లు బీసీ హాస్టల్ లో బీసీ స్కూళ్లలో వెనుకబడిన తరగతులవారి అందరికీ ముందుండి బీసీలకు న్యాయం చేకూరేలా ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. ఈరోజు దేశవ్యాప్తంగా బీసీల కోసం ఆర్ కృష్ణయ్య పోరాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ బీసీ విద్యార్థి సంఘం కార్యదర్శి బాణాల రేశ్రీత్, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి బాణాల అజయ్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా యువజన సెక్రెటరీ ఆంజనేయులు, జిల్లా బీసీ అధ్యక్షులు ఈశ్వర్, గోపాలకృష్ణ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా ఎంట్రెన్స్ స్టడీ మెటీరియల్స్ పంపిణి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 27 వృదయం ప్రతినిధి** నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు హాజరవుతున్న శత శాతం పాఠశాలల విద్యార్థులు అందరూ మెరిట్ స్కాలర్ షిప్ సాధించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు . సోమవారం మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని శత శాతం పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఈ స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ (నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ ) సంబంధించినటువంటి పరీక్ష నవంబర్ 23న జరుగుతుందని, ఈ పరీక్షకు ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ విద్యార్థులకు వస్తుందని ఆయన తెలిపారు. వచ్చే నెల 9 వ తేదీన 360 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభ చూపించిన టాప్ 100 మంది విద్యార్థులకు నవంబర్ 12 నుంచి నవంబర్ 22 వరకు పది రోజుల పాటు రెసిడెన్షియల్ క్యాంప్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, గోవింద్ యాదవ్, ఖాజా పాషా, బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు విరివిగా పాల్గొనండి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 27(వృదయం ప్రతినిధి)** జిల్లాలోని 63 రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించు రైతు నేస్తం కార్యక్రమంలో, రేపు మంగళ వారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు పత్తి కొనుగోలు మరియు మొక్కజొన్న కొనుగోలు అంశాలపై మార్కెటింగ్, మార్ఫెడ్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కార్యక్రమం నిర్వహించబడును. కావున నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతు సోదరులు అందరూ తమ దగ్గరలో ఉన్న రైతు వేదికల ద్వారా పాల్గొని మీ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, రైతులకు ఇదొక మంచి సదవకాశమని ఇంకా వివరాలకు దగ్గరలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, ఈ కార్యక్రమానికి రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్ని రైతు వేదికల్లో వ్యవసాయ అధికారులు ఏర్పాటులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం తెలిపినారు.

# గీర్దావర్ పై సమగ్ర విచారణ జరిపించాలి వారసత్వ భూమి దోపిడీ ధారణం



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 27(వృదయం ప్రతినిధి)** జిల్లాలోని అచ్చంపేట మండల పరిధిలోని దేవుల తాండాకు చెందిన రైతుల పట్టా భూమిని అదనపు గిర్దవర్ రాత్లవాత్ బలరాం నాయక్ అక్రమంగా విరాసత్ చేశారు బాధితుల కు చేయవలసిన విరా సత్ పట్టాను ఇతర వ్యక్తులకు చేయడం దారుణమని అతని పై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని రైతులు కే చందు కే దాసు లు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో కూడా అక్రమాలపై అచ్చంపేట ఆర్ డి ఓ కు కూడా పిర్యాదు చేసిన ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా అక్రమంగా ఇతర గ్రామస్తుల సంతకాలు తీసుకుని తప్పుడు పంచనామాతో ఇతరులకు విరాసత్ చేయడం దారుణమని వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని నిజమైన వారసులకు విరాసత్ పట్టాను అందించాలని కోరారు.

# జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తాం..

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 27(వృదయం**




**ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాల్లో ఎక్కడ పత్తి మొక్కజొన్న రైతులకు నష్టం వాటిల్లకుండా అధికారులు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉంటూ రైతుల నుండి పత్తి మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను అత్యంత వేగవంతంగా చేపట్టాలని జిల్లాల కలెక్టర్లను, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుంచి జిల్లాల కలెక్టర్లతో అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న వంటి ప్రధాన పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూలుజిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుంచి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, రైతులకు ఎలాంటి నష్టమూ జరగకుండా అన్ని చర్యలూ చేపట్టాలని స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..నాగర్ కర్నూలు జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1,62,690 ఎకరాల్లో 4,55,532 క్వింటాళ్ల వారి దిగుబడి కానుందని, 58,516 ఎకరాల్లో 1,63,848 క్వింటాళ్ల మొక్కజొన్న దిగుబడి కానని, 2,81,466 ఎకరాల్లో 3,37,759 క్వింటాళ్ల పత్తి దిగుబడి కానున్నట్లు వ్యవసాయ అధికారుల అంచనా.

# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట అక్టోబర్ 27 (స్కై న్యూస్)** వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఆ వృత్తిలో పేద ప్రజలకు బాధ్యతగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వం మెడికల్ కళాశాల హాస్పిటల్ లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ మెడికల్ కాలేజ్లో ఎంబిబిఎస్ 2025-2026 బ్యాచ్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఓరియెంటేషన్ డే అండ్ వైట్ కోట్ సెర్మనీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు పవిత్రమైన వృత్తిలో కొనసాగుతున్నారు దానిని పవిత్రంగా భావిస్తూ ఉద్యోగ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని తెలిపారు. ఎంబిబిఎస్ పూర్తయిన తర్వాత గ్రామాలలో వైద్య సేవలు అందించి బీద ప్రజలకు అండగా ఉండి, వారికి భరోసా కల్పించాలని ఆమె సూచించారు. నేడు మీరంతా వైద్య వృత్తి చేపట్టడానికి, ఇంత ఉన్నత స్థాయిలో రావడానికి ముఖ్యమైన వ్యక్తులు తల్లి దండ్రులు అని, వారి గౌరవం ఏ మాత్రం తగ్గకుండా ఆ గౌరవం ఉన్నత స్థాయిలో ఉండే విధంగా చూసుకుంటూ ఎంబిబిఎస్ పూర్తి చేయాలని చెప్పారు. మీరు ధరించే వైట్ కోట్ శాంతికి, స్వచ్ఛతకు చిహ్నాలు అని అంతే స్వచ్ఛమైన మనసులతో ఉంటూ వైద్య సహాయం కోసం వచ్చిన రోగులకు పూర్తిస్థాయిలో చేయూతను అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్, వైస్ ప్రిన్సిపాల్ డా. కిరణ్ ప్రకాష్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ఆదిత్య, ఆర్ ఎంవో డా.రాఘవేందర్, అన్ని శాఖల హెచ్ ఓ డి లు, వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఎల్ఐసీలో తన పెట్టుబడులకు ఎలాంటి ధోకా లేదు

## గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి రంగారావు

**గద్వాల అక్టోబర్ 27 (వృదయం ప్రతినిధి)** సోమవారం రోజు గద్వాల పట్టణం ఎల్ఐసి బ్రాంచ్ ఆవరంలో విలేకరుల సమావేశంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి రంగారావు మాట్లాడుతూ ఈరోజు లైఫ్ ఇన్సూరెన్స్ గురించి ప్రధాన పత్రికలలో న్యూస్ చాలాలో వచ్చిన ప్రచారాన్ని ఖండిస్తూ చాలా బాధాకరం అని అన్నారు ఒక నలుగురు గుడ్డి వాళ్లకి ఒక ఏనుగు తటస్థ పడింది. అప్పుడు ఆగుడ్డి వాళ్ళు సదరు ఏనుగుని ముట్టుకుంటారు స్పర్శిస్తారు తోకను ముట్టుకున్నవాడేమో ఇది చీపురు కట్ట అనగా కాలును పట్టుకున్నవాడు ఇది స్తంభము అనగా చెవిని పట్టుకున్నవాడు ఇది చాటఅనగా దంతాన్ని పట్టుకున్నవాడు ఇది ఇనుప ఆయుధము అని అంటాడట. గౌతమ్ అదాని కంపెనీలో ఎల్ఐసీ ఆఫ్ ఇండియా ప్రభుత్వ నిర్దేశానుసారంగా కొంత మేర పెట్టుబడులు పెట్టింది అని వాషింగ్టన్ పోస్ట్ అనే పత్రిక కథనాన్ని ఉటంకిస్తూ భారతదేశంలోని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఎల్ఐసి గురించి వ్యక్త పరుస్తున్న అంశాలు సరిగ్గా గుడ్డివాళ్ళు ఏనుగు పట్ల స్పందించిన విధంగానే ఉన్నది. కొన్ని మీడియా సంస్థలైతే అతిత్వరలో ఎల్.ఐ.సి మునిగి పోతుందని పాలసీదారులంతా గందరగోళంలో ఉన్నారని ఎప్పుడు ఏమవుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని ఇష్టారీతిగ హెడ్డింగ్ లు పెట్టి బ్రేకింగ్ న్యూస్లు ప్రసారం చేశాయి. వాస్తవాలు సేకరించకుండా ఇలాంటి దుష్ప్రచారం ఖచ్చితంగా నష్ట దాయకమే అన్నారు వాషింగ్టన్ పోస్టు వెలువడిన మరుక్షణమే ఆదానీ సంస్థలో జరిగిన పెట్టుబడుల గురించి వివరణ ఇస్తూ ఎల్ఐసీ పత్రికా ప్రకటన జారీ చేసింది ఈ పత్రికా ప్రకటన గురించిన అంశాలను విస్తారంగా ప్రచురించడంలో మీడియా విఫలమైంది. ఎల్.ఐ.సి చట్టం: 1938 సెక్షన్ 27ఎ ప్రకారం మొత్తం నిధులలో 85% ప్రభుత్వ నిర్ధారిత (గవర్నమెంట్ అప్రూడ్) సెక్యూరిటీలు బాండ్లలో పేట్టే నిబంధన ఉన్నది. అనగా మిగతా 15% వరకు నిధులను ఇతర మార్గాల్లో మార్కెట్ అనుకూలతలను బట్టి, పెట్టుబడులుగా పెట్టే వెసులుబాటు ఉన్నది. ఈ నిబంధనలను ఎల్ ఐ సీ ఎన్నడూ విస్మరించలేదు. ప్రభుత్వ రంగ సంస్థ అయినప్పటికీ ప్రైవేట్ కంపెనీలో పెట్టుబడులు పెట్టకూడదన్న నిబంధన ఏమీ లేదు అయితే ఎల్ఐసి పెట్టుబడులను నిర్దేశించడానికి సంస్థాగతంగా ఇన్వెస్ట్మెంట్ బోర్డు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల అజమాయిషీ ఉంటుంది అన్ని నిర్ణయాలూ బోర్డ్ అప్రూవల్ తోనే జరుగుతాయి యొఇ. వ్యక్తిగత పక్షపాత నిర్ణయాలు జరిగినట్టు గతంలోనూ ఎప్పుడు కూడా వెలువడలేదు. ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన అంశం ఏమంటే స్టాక్ మార్కెట్లో పెట్టు బడులు పెట్టినా తర్వాత ఎల్ఐసి ఇప్పటి వరకు నామమాత్రమైన నష్టాన్ని కూడా చవి చూడలేదు. దీనికి ప్రధాన కారణం ఏమంటే ఎల్ఐసీ ఒక దీర్ఘకాలిక పెట్టుబడి దారులు అనగా మార్కెట్లో ఎన్ని ఒడిదుడుకులు ఏర్పడినా సుదీర్ఘ కాలంలో పెరుగుదల తథ్యము. అలాంటి పెరుగుదలను అనేక సందర్భాల్లో అనుభవించింది, లాభాలను ఆర్జించింది ప్రభుత్వ పెద్దలనుండి ఆదేశాలు రావడం ద్వారా దానికి గాని లేదా మరే కంపెనీ గాని ఫండ్ను ట్రాన్స్ఫర్ చేయడం జరుగదు సాధారణంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు ప్రభుత్వ పెద్దలనుండి సూచన ప్రాయ సందేశాలు ప్రజలకు ఇచ్చినట్టుగానే కంపెనీలకు కూడా వస్తాయి. అలాంటి సందర్భంలో మార్కెట్లను స్థిరపర్చడానికి కొన్ని కంపెనీల వాటాలు తక్కువ రేటుకు అందుబాటులో ఉన్న సందర్భంలో ఎల్ఐసి లాంటి సంస్థలు ముందుకొచ్చి వాటిని కొనుగోలు చేస్తాయి. తర్వాత కాలంలో రెట్లు పెరగడం ద్వారా సంస్థ లాభపడి పాలసీదార్లకు పెద్ద మొత్తంలో బోనస్లు చెల్లిస్తుంది. ఉదాహరణకు ఐడీబీఐ బ్యాంక్ లో పెట్టుబడులు పెట్టమని ప్రభుత్వం ఆదేశిస్తే, ఆ పని పూర్తి చేసింది. ఆతర్వాత కొంతకాలం ఐడీబీఐ వాటా రేటు స్టాక్ మార్కెట్లో పడిపోయింది కానీ ఇప్పుడు ఎల్ఐసి కొనుగోలు చేసిన రేటుకు ఒకటిన్నర రెట్లు పెరిగింది. ఇలా గతంలో కూడా గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్, యూటిఐ సత్యం కంప్యూటర్స్ వంటి వాటి రేట్లు మార్కెట్లో తక్కువ ధర పలుకుతున్నప్పుడు ఎల్ఐసీనే కాక అనేక ఇతర సంస్థలు కూడా వాటిని కొనుగోలు చేసి తాము లాభం పొందడమే కాక మార్కెట్లో స్థిరత్వాన్ని నెలకొల్పారు. అనగా స్టాక్ మార్కెట్లను స్థిరంగా ఉంచడానికి ఒక ప్రభుత్వరంగ సంస్థగాను చిన్న మొత్తాలను పొదుపులుగా సేకరించి పెట్టుబడులుగా మార్చే సంస్థగాను ఇలాంటి పని బాధ్యతాయుతంగా నెరవేరుస్తూ ఉన్నది. అంతే కాకుండా కొత్తగా మార్కెట్ లో నమోదవుతున్న కంపెనీలను ప్రోత్సహించడానికి కూడా పరిమితులకు లోబడి ఎల్ఐసీ లాంటి సంస్థలు ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ లో కూడా పెట్టుబడులు పెడుతూ ఉంటాయి. అందుచేత అదాని సంస్థలో ఎల్ఐసీ పెట్టినది పెట్టుబడులే గాని నిధుల వదలింపు బదాలింపు కాదు. ఎల్ఐసి ఒక పటిష్ట ప్రభుత్వ రంగ సంస్థ. కేవలం 3.5% మాత్రమే వాటాలను స్టాక్ మార్కెట్లో విక్రయించింది. రానున్న రోజుల్లో మరో 10% వరకు వాటాలను మార్కెట్ లో ఉంచాలని, ఆతదుపరి కాలంలో మొత్తంగా 25% వాటాలను మార్కెట్లో ఉంచాలనే సెబీ నిబంధనలు ఉన్నవి. ఇలా వాటాల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగితే ప్రైవేట్ పెట్టుబడి పెరిగిపోతే, ఆతరువాత నిర్ణయాల్లో అధికారులపై ప్రభావం కచ్చితంగా ఉంటుంది. అలాంటప్పుడు ఎల్ఐసీ పెట్టుబడులకు ఇప్పుడున్న నిబంధనలు వర్తింపజేయడానికి కష్టం అవుతుంది. అందుచేతనే కాబోలు ఇన్సూరెన్స్ చట్ట సవరణలను సమూలంగా మార్పు చేయాలని, తద్వారా ఇప్పుడు ఏదైతే సెక్షన్ 27 ఏ పెట్టుబడులను నిర్దేశిస్తున్నదో దానిని పూర్తిగా మార్చివేసి ఇష్టానుసారంగా ఇన్వెస్ట్మెంట్ చేసుకుని వెసులుబాటును కల్పించుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి! అలాంటి ప్రయత్నాలన్నీ సఫలీకృతం అయినప్పుడు ప్రభుత్వం గానీ లేదా ప్రైవేట్ ప్రాబల్యంతో జరిగే నిర్ణయాలు ఎల్ఐసీ పెట్టుబడులను కచ్చితంగా ప్రభావితం చేస్తాయి. ఎల్ఐసీ పూర్తి ప్రభుత్వ రంగ సంస్థగా ఉంది కాబట్టి ప్రస్తుతము తన నిధుల ఇన్వెస్ట్మెంట్ను నిబంధనలకు లోబడి పటిష్టంగా క్రమబద్ధీకరించబడిన కంపెనీలలో పెట్టుబడులు పెడుతున్నది అని అన్నారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికాకు రెండో సారి అధ్యక్షుడైన తర్వాత యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్స్ యు.ఎస్.టి.ఆర్ ద్వారా భారత ఇన్సూరెన్స్ మార్కెట్ను నిర్దేశిస్తున్న ఐఆర్డిఏఐకి సూచ నలు చేసే సాహసహం చేస్తుంది. ఇలా విదేశీ ఆర్థిక పెట్టుబడి ప్రాబల్యం పెరిగిన దరిమిలా స్వదేశంలో జరుగుతున్న పెట్టుబడులపై ఆరా తీస్తూ వాషింగ్టన్ పోస్టు సదరు కథనాన్ని ఆశ్రిత పెట్టుబడి బదలాయింపుగా ప్రచురించినట్లు మనకు అర్థమవుతోంది. అందుచేత మీడియా సంస్థలు గానీ ప్రభుత్వ రంగ ఉన్నతిని శ్లాఘించే మేధావులు గానీ దేశ అత్యున్నత సంస్థ ఎల్ఐసీ విధి విధానాలను లోతుగా అధ్యయనం చేకుండా ప్రచారంలో పెడితే ప్రజల్లో, ముఖ్యంగా యువతలో గందరగోళం నెలకొని ప్రభుత్వరంగ ఉనికికే ప్రమాదంగా పరిణమిస్తోంది తప్ప లాభం చేకూరదు. పైగా ప్రైవేట్ కంపెనీలు ఇలాంటి అసంబద్ధ సమాచారాన్ని ప్రచారంలో పెట్టి తాము లాభపడ చూస్తాయి. ఇంతటి సూక్ష్మాన్ని అందరూ గమనంలో ఉంచుకోవాలి అని గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి రంగారావు తెలిపారు.



# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్పై శిక్షణా నిర్వహించిన జిల్లా కలెక్టర్



**గద్వాల అక్టోబర్ 27 (వుఉదయం ప్రతినిధి)** జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా మార్గదర్శక సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2002 ఎన్నికల జాబితాను ప్రామాణికంగా తీసుకుని 2025 ఎన్నికల జాబితాతో నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ల వర్గీకరణ ప్రకారం, 2002 జాబితాలో ఉన్నవారిని ఏ,లేని వారిని బి,22%-37 మధ్య వయస్సు ఉన్నవారిని సీ,18%-%21 మధ్య ఉన్నవారిని డి నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు వివరించారు. మొదటగా కేటగిరీ ఎ ఓటర్ల వివరాలను బి.ఎల్.ఓ యాప్ ద్వారా ధృవీకరించాలని,ధృవీకరణ పూర్తయిన తర్వాత వారి స్టేటస్ యాప్లో బ్లూ కలర్ నుండి గ్రీన్ కలర్కి మారుతుందని,ఇది ధృవీకరణ పూర్తయిందని సూచిస్తుందని కలెక్టర్ వివరించారు. కేటగిరీ 'ఏ'ధృవీకరణ అనంతరం, కేటగిరీ 'సి 'మరియు 'డి 'ఓటర్లను బి.ఎల్.ఓ యాప్ ద్వారా సంబంధిత కుటుంబాలకు లింక్ చేయాలని ఆయన సూచించారు. ఈ ప్రక్రియను ఈ.ఆర్.ఓ పర్యవేక్షణలో, బి.ఎల్.ఓ సూపర్వైజర్లు, బి.ఎల్.ఓ లతో సమన్వయంతో శనివారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సమస్యల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లబ్ధిదారుల దరఖాస్తులను పూర్తిగా, స్పష్టమైన వివరాలతో సిద్ధం చేయాలని సూచించారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జిల్లా రాష్ట్రంలో టాప్%-%4 స్థానంలో ఉందని పేర్కొంటూ,అన్ని పెండింగ్ దరఖాస్తులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.భూదాన్, 22(ఏ),అక్వైర్డ్ ల్యాండ్స్, సీలింగ్ ల్యాండ్స్,ఎండోమెంట్స్ ల్యాండ్స్ వంటి అన్ని కేటగిరీలకు సంబంధించిన ఫారమ్-1లో సరైన రిఫరెన్సులు,ప్రస్తుత పహాణి వివరాలు,సర్వే నంబర్లు ఖచ్చితంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.భూముల స్థితి స్పష్టంగా ఉండేలా వ్యవసాయేతర భూములు, రోడ్లు, కాలువల స్థానాలను ట్రేస్ మ్యాప్లో ఖచ్చితంగా చూపించాలని సూచించారు. అలాగే, జి.పి.ఓ పర్యవేక్షణలో భూమి స్వాధీనం తప్పనిసరిగా పంచనామా రూపంలో నమోదు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీఓ అలివేలు, అన్ని మండలాల తహసిల్దార్లు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లు, ఎన్నికల విభాగ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.